


# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024




## మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా



**30 వేల పోస్టులు ఖాళీ ఉంటే 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఏంటి?**

**పాద యాత్రలో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ ఏమైంది జగన్ గారు ?**

**డీఎస్సీ అభ్యర్థులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది**

**జనసేన- తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పక న్యాయం చేస్తాం**

**డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు తెలుసుకొని వారితో మాట్లాడిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు**

శతఘ్ని న్యూస్: మెగా డీఎస్సీ పేరిట వైసీపీ సర్కార్ యువతను నిలువునా మోసం చేసిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 25 వేలు నుంచి 30 వేలు వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే... కేవలం 6100 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పడం దారుణమన్నారు. ఎన్నికల వేళ మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా నిరుద్యోగులపై జగన్ సర్కార్ కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాద యాత్రలో, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా వైసీపీ చేసిన మోసాన్ని ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు శ్రీ నాగబాబు గారికి వివరించారు. తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారు పాదయాత్ర సమయంలో 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో తమ జీవితాలు మారిపోతాయని లక్షలాది మంది నిరుద్యోగులు వైసీపీకి ఓట్లు వేసి గెలిపించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు దాటుతున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయింది. రోజు రోజుకు నిరుద్యోగుల్లో ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయి. ఒక వైపు తల్లిదండ్రులకు భారమవుతున్నామనే బాధ... మరో వైపు వయోపరిమితి పెరిగిపోతుందనే ఆందోళన వారిలో కనబడుతోంది. కొంతమంది పొట్టకూటి కోసం దినసరి కూలీలుగా పని చేస్తున్నామని చెప్పడం బాధ కలిగించింది. తల్లిదండ్రులకు భారం కాకూడదని నిరుద్యోగులు కూలీ పనులకు వెళ్లడం దురదృష్టకరం.



**మిగతా జిల్లాల పరిస్థితి ఏంటి?**

రాష్ట్రంలో టెట్ క్వాలిఫై అయినవారు దాదాపు 10 లక్షల మంది వరకు ఉన్నారు. వారందరూ డీఎస్సీ రాయడానికి సిద్ధంగా ఉన్నారు. వారిలో 30వేల మందికి ఉద్యోగాలు వస్తే దాదాపు 30వేల కుటుంబాలు బాగుపడినట్లే. ప్రభుత్వం ఇటీవల 6100 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్ లో ఎస్.జి.టి. పోస్టులు 1725 మాత్రమే... అందులో ఒక్క కర్నూలు జిల్లాలోనే 1646 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. మిగతా జిల్లాల్లో అభ్యర్థుల పరిస్థితి ఏంటి..? వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా జనసేన – తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరుగుతుంది" అన్నారు.

**జీవో నెంబర్ 117 రద్దు చేయాలి : డీఎస్సీ అభ్యర్థులు**

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులు అంశాలను శ్రీ నాగబాబు గారి ముందు ఉంచారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలో జీవో నెంబర్ 117 రద్దు చేసి ఖాళీ ఉన్న పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన అప్రెంటిషిప్ విధానం వెంటనే రద్దు చేయాలి. ప్రతి జిల్లాలో ఎస్.జి.టి. పోస్టులు కనీసం వెయ్యికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం అవసరం అన్నారు.

## నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు




శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామం నక్కావారి పేటకి చెందిన ముప్పిరి నాగ మల్లేశ్వరరావు, పల్లికొండ వెంకటేశ్వరరావు, బీర రవి, తానేటి సురేష్ మరియు దాదాపుగా 20 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, నిప్పులేటి తారకరామారావు, తోట నాని, అందే దొరబాబు, పులపర్తి రాంబాబు, గ్రంధి నాని, తిరుమాని పూర్ణచంద్రరావు, తిరుమాని రత్నం, తిరుమాని చింతారావు, పెమ్మాడి సుధాకర్, తిరుమాని శ్రీను, మైలా నరసింహరాజు, ఎలుబంటి దుర్గా ప్రసాద్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ జెండా దిమ్మె ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: మైలవరం నియోజకవర్గంలోని గుర్రాజుపాలెం గ్రామంలో జనసేనపార్టీ జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న జనసైనికులు, వీరమహిళలు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) పాల్గొన్నారు. జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ చింతల లక్ష్మికుమారి, మరియు మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, ఎర్రబోలు నరసింహారావు, చాపల మడుగు కాంతారావు, పోలిశెట్టి తేజ మరియు గుర్రాజుపాలెం జనసేనపార్టీ గ్రామ అధ్యక్షుడు మెరుగు నాగేశ్వరరావు(నాని), కమిటీ సభ్యులు, మైలవరం నియోజకవర్గంలోని మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, గ్రామకమిటీ సభ్యులు, గుర్రాజుపాలెం గ్రామ ప్రజలు, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

## పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం అర్జున్ నగర్ కి వైసీపీ యువత, మహిళలు స్థానిక జనసేన నాయకులు తాటిమల్ల రమేష్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు టేకుముడి శ్రీను, గుబ్బల రమణ, నాయకత్వంలో సుమారు 100 మంది జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానం పలికారు. చేరిన వారిలో వేముల చిరంజీవి, బొడ్డు ప్రకాష్, వాసంశెట్టి వరప్రసాద్, పిల్లి మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.




"మీ కోసం 124 సార్లు బటన్ నొక్కాను"-జగన్

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024







## చిర్రావూరులో జనసేన వీరమహిళల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు సూచనతో చిరావూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జనసేన వీరమహిళల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం వచ్చే ఎన్నికల్లో ప్రధానంగా మహిళా శక్తి ఎలా ఉండాలి అనే దాని గురించి అలానే చిరావూరు గ్రామంలో దాదాపుగా 250 పైచిలుకు మహిళలు జనసేన పార్టీ కండువా కప్పుకుని స్వచ్ఛందంగా పార్టీలోకి రావడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ వీర మహిళలు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, గుంటూరు జిల్లా కార్యదర్శి రావి రమా, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి గారు, రాష్ట్ర నాయకురాలు పాకనాటి రమాదేవి, తాడేపల్లి మండల కార్యదర్శులు చాముండేశ్వరి దేవి, జి బాలమ్మ తదితరులు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, తాడేపల్లి మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన వారు చిర్రావూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ, ఉపాధ్యక్షులు పోకల శివయ్య, అడపా విజయ్, గ్రామ కార్యదర్శులు పోగల రామారావు, మేడూరి ప్రసాద్, పోకల సుధీర్, పోకల శివ నాగేశ్వరరావు, బుల్లెట్ నాగేశ్వరావు, బొప్పన రాము మరియు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు.

## పితాని బాలకృష్ణని సత్కరించిన కాపునాడు సభ్యులు

శతఘ్ని న్యూస్: ఉభయగోదావరి జిల్లాల కాపునాడు అధ్యక్షులు కోటిపల్లి వెంకట రామారావు, కోనసీమ జిల్లా కాపునాడు అధ్యక్షులు రేకపల్లి సురేష్, కాపునాడు జిల్లా సెక్రెటరీ గంగాధర్, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు పి.ప్రసాద్ ల ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా పెమ్మిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, ముమ్మిడివరం మండలం కాపునాడు అధ్యక్షులుగా గుద్దటి వీరస్వామి (విజయ్), కాట్రేనికోన మండల కాపునాడు అధ్యక్షులుగా సలాది శ్రీహరి (హరిబాబు), ఐ.పోలవరం మండల కాపునాడు అధ్యక్షులుగా లంకలపల్లి వెంకటేశ్వరరావు (జమీ), తాళ్లరేవు మండలం కాపునాడు అధ్యక్షులుగా సుంకర రామచంద్రరావును నియమించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు మరియు మండలాల కాపునాడు అధ్యక్షులు అందరూ కలిసి జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి చిరు సత్కారం చేశారు.



## జనసేన మండల కార్యవర్గ సమావేశం

శతఘ్ని న్యూస్: నగిరి నియోజకవర్గం వడమాల పేట మండలంలో జనసేన మండల కార్యవర్గ సమావేశానికి వడమాల పేట మండల పోలీస్ స్టేషన్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. నగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మెరుపుల మహేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ముని శేఖర్ యాదవ్ అధ్యక్షతన పలువురు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేషాద్రి మరియు కుమార్ ప్రధాకార్యదర్శి సునీల్ మరియు వీరమహిళలు పూర్ణిమ, రాజీ, నీరజ అలాగే జనసైనికులు పాల్గొనటం జరిగింది.



## పలువురిని కలిసిన బొంతు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం గ్రామంలో యెనుముల బాబ్జి, టిడీపి జిల్లా బీసీ ఉపాధ్యక్షలు దొంగ రమేష్, ముత్యాల సుబ్బరాజు, గెడ్డం సాయి గారిని, పొన్నమండ అప్పారావులను రాజోలు జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు మర్యాదపూర్వంగా కలవడం జరిగింది.



## శ్రీరాజశ్యామల యాగం ప్రారంభించిన బొర్రా



శతఘ్ని న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం చేజెర్ల గ్రామం కపోతేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుండి రాజశ్యామల యాగం. సత్తెనపల్లి మండలం కొమెరపూడి నుండి చేజర్ల కపోతేశ్వర ఆలయం వరకు జరిగిన 52 కిలోమీటర్ల జనసేన మహా పాదయాత్ర సోమవారంతో పూర్తయింది. సోమవారం నుండి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని శ్రీశతకుండాత్మక మహారుద్ర, శతసహస్ర మహాచండీసహిత, శ్రీరాజశ్యామల యాగం. నకరికల్లు మండలం చేజర్ల కపోతేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న సత్తెనపల్లి జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు. అయిదు రోజుల పాటు జరిగిన పాదయాత్రలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్




శతఘ్ని న్యూస్: రాజోలు, సఖినేటిపల్లి గ్రామంనకు చెందిన జనసేన నాయకులు బుధరౌతుల తాతాజీ కుమారుడు బుధరౌతుల భార్గవ్ పుట్టినరోజు సందర్బంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్జీతం ధనసహాయంతో సోమవారం త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న గొంది పద్మరాజు గారి కాలని ప్రాంత ప్రజలకు జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగిందని రాజోలు జనసేన నాయకులు నామన నాగభూషణం తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024







## విచ్చల విడిగా గ్రావెల్ దోపిడీ!

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: తొట్టంబేడు మండలం, రౌతు సువరమాల పంచాయతీలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూల వర్షంతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన ప్రజలు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్దికి సహకరించాలని కోరడం జరిగింది. పంచాయతీ పరిధిలో కొండలను, ప్రభుత్వం భూములను తొవ్వి కోట్లకి అమ్ముకున్నారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రోడ్డు గుంతలమయం అయ్యింది, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, తదితర సమస్యలు తెలిపారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, జనసైనికులు హరి కృష్ణ, లక్ష్మి నారాయణ, రాకేష్, తేజ, శివ, నాయకులు దండి రాఘవయ్య, తోట గణేష్, కావలి శివకుమార్, పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రా కదలిరా సభకు బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో కదిలిన జనసైనికులు

శతఘ్ని న్యూస్: నూజివీడు: చింతలపూడిలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రా కదలి రా భారీ బహిరంగ సభకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుంచి కార్ల ర్యాలీతో జనసేన నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు పాశం నాగబాబు, దుర్గ ధార్మిక సభ్యురాలు నిట్ల ఉమామహేశ్వరి, జక్కుల లక్ష్మి, జ్యోతి, జనసేన నాయకులు తోట వెంకట్రావు వెంకట్రావు, ఏనుగుల చక్రి ,షేక్ ఇమ్రాన్, గొల్లపల్లి శ్రీకాంత్, భవిరిశెట్టి వీరయ్య, తాలెం చెన్నారావు, పసుపులేటి సందీప్, వినయ్, గొల్లపల్లి గిరి,కడియం శ్రీను, రెడ్డీ సంతోష్, బజారు నందీశ్వర్, కరెడ్ల స్వామి, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.




## చవలపాటి నాగేంద్రకు అండగా దొడ్డగర్ల సువర్ణరాజు

శతఘ్ని న్యూస్: గోపాలపురం, భీమోలు గ్రామ పంచాయతీ తొక్కిరెడ్డి గూడెంకి చెందిన చవలపాటి నాగేంద్ర అనే వికలాంగునికి గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డగర్ల సువర్ణరాజు వీల్ చైర్ మరియు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో జనసేన పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని అది తమ పార్టీ ఆశయాల్లో భాగమని ఈ సందర్భంగా సువర్ణరాజు తెలిపారు. వారి కుటుంబ పరిస్థితి చూసి ద్రవించి పోయిన ఆయన వారికి అన్నీ రకాలుగా సహాయం అందిస్తా అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి, సూర్యభగవాన్, ఉమ మహేశ్వరావు, కృష్ణ, దేవి వరప్రసాద్, ఫణింద్ర, బాలు, వేణు, రాజు, శ్రీను, రామారావు, వీరమళ్ళ శ్రీను, నరేంద్ర, నరేష్, ప్రగడ రాంబాబు, కృష్ణబాబు, కోడి రామకృష్ణ మరియు ఇతర గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చెయ్యాలి- జనసేన, టిడిపిల వినతి పత్రం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా: పార్వతీపురం మండలంలో నర్సిపురం గ్రామంలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటులో అధికారులు రాజకీయ నాయకులు వివక్షత చూపుతున్నారని గ్రామస్తులతో కలిసి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జనసేన టిడిపి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నర్సిపురం గ్రామంలో కొన్ని వీధులకు ఇంటి కొళాయిలు ఏర్పాటు చేసి మరికొన్ని వీధులకు ఏర్పాటు చేయకపోవడం పట్ల మిగిలిన రాజకీయ పార్టీ సానుభూతిపరులకు మంచినీరు అందించకుండా వివక్షత చూపుతున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంటింటికి కొళాయిలు వేయాలని గ్రామస్తులు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి బోనెల విజయచంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి ,జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనానికి ఆహ్వాన పత్రికను అందించిన చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సోమవారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు వారి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఫిబ్రవరి 14న తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు.

## కొనసాగుతున్న 40వ రోజు రిలే నిరాహార దీక్ష




శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, కవిటి మండల కేంద్రంలో కొనసాగుతున్న 40వ రోజు రిలే నిరాహార దీక్షలో నెలవంక గ్రామస్తులు మహిళలు, పెద్దలు యువకులు పాల్గొన్నారు. కుల ప్రతినిధులు మాట్లాడుతూ మా కుల సమస్యను గూర్చి 40రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఏ అధికారులు స్పందించక పోవటం బాధాకరం అని వ్యక్తం చేశారు. తమ కుల ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా బంగారం లాంటి తమ బిడ్డల భవిషత్ కు సరైన ఉన్నత విద్యలు కొనసాగించలేక నిరుద్యోగులుగ గ్రామాలలో చాలా కష్టంగా కూలీ పని చేస్తూ జీవనం కొనసాగుతున్నారని గోడును వెళ్ళబుచ్చరు తక్షణమే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. దీక్ష శిబిరానికి సర్పంచ్ కుమార్మోహన్ రెడ్డి, ఇందుసేఖర్ వర్మ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బిసాయి, మేఘనాత్ బిసాయి, సత్యన్నారాయణ, హరికృష్ణ, డిల్లేష్, నారాయణ, మోహన్, గోపి, బేదొబొరో, బృందావన్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024




## సంజయ్ నగర్ ప్రాంతంలో మేము సిద్ధమే కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటీ: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 12 డివిజన్ సంజయ్ నగర్ ప్రాంతంలో సాయం సాయికుమార్ మరియు శ్రీమతి దుర్గ ఆధ్వర్యంలో మన నివాసానికి ఇళ్ళు కావాలి మన కాకినాడ లోనే అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ.. ఎన్నికలు దగ్గర పడ్డాకా జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజలమీద వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారనీ నాకోసం మీరు రెండు సార్లు బటన్ నొక్కమని అంటున్నారనీ, కాకినాడ సిటి ప్రజలు ఎందుకు బటన్ నొక్కాలో చెప్పమంటున్నారన్నారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వీరి కంటికి ఎదురుగా ఖాళీ నివాస స్థలాలు కనిపిస్తున్నాయనీ, కానీ వీళ్ళందరినీ తీసుకెళ్ళి కొమరిగిరిలో నివాసానికి ఇళ్ళు ఇస్తున్నారనీ, వీళ్ళకి ఈ ఊరిలో ఇళ్ళు ఇవ్వాలన్న ఉద్దేశం ఈ స్థానిక ఎం.ఎల్.ఏ ద్వారంపూడికి గానీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గానీ లేదనీ ఈ భూములని వేరే వాటికి వాడుకోవాలని, వీరు మనసులో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేసారని అర్థమవుతోందన్నారు. దానికి ఇబ్బందిలేకుండా తెలివిగా వీరిని తప్పిస్తూ కొమరిగిరికి తరలిస్తున్నారన్నారు. ఇదే వాస్తవం, ఇదే నిజం అని ఉద్ఘాటించారు. ఇక్కడి భూమి ఇక్కడి వాళ్ళకి ఇస్తే వీళ్ళందరూ సుఖంగా ఉంటారనీ తన తండ్రిగారు ముత్తా గోపాలక్రిష్ణ గారు తన హయాములో మూడు అంతస్తులు కడితే, చంద్రబాబు నాయుడు గారి హయాములో నాలుగు అంతస్తులు నివాసాలను కట్టారనీ ఇపుడు కావాలంటే ఇక్కడ ఆరు అంతస్తుల నివాశ సముదాయాన్ని కట్టి ఇవ్వచ్చు టూబెడ్ రూం ఇళ్ళు కూడా ఇవ్వచ్చు అంత భూమి ఇక్కడ ఉందనీ, కానీ ఇచ్చే మనసే లేదనీ దానికి చిత్తశుద్ధి లేదనీ 500 కోట్ల రూపాయలతో డంపింగ్ యార్డు కట్టే మనస్సు మీకు ఇక్కడి ప్రజలపై మీకు లేకపోవడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలోనే వీళ్ళకి ఇళ్ళు ఇవ్వాలని నినందించారు. కాకినాడలోనే ఇళ్ళు పొందే విధంగా వీరందరికీ జనసేన పార్టీ హామీ ఇస్తోందని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో కాకినాడలోని ప్రతి పేదవాడికి కాకినాడలోనే ఇల్లు ఇస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిటి జెనరల్ శెక్రటరీ సరగడ రమణారెడ్డి, సిటి సహాయ కార్యదర్శి దూడ తాతారావు, అల్లం గోవిందరావు, దొరబాబు, సత్తిబాబు, రాయుడు దుర్గ, సరిత, విజయ, మాధవి, సుజాత, నాగదేవి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణారావుపేటలో మేము సిద్ధమే కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో రామకృష్ణారావుపేట ఆనంద్ భారతి సమీపంలో డాక్టర్ బాబు, జాడా రాజు ఆధ్వర్యంలో కాకినాడ సిటిలోనే ఉపాధి అది మా హక్కు అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ స్థానికంగా ఉపాధి కల్పించడంలోనూ, పేదలకు నీడ కల్పించే విషయంలో వైకాపా పార్టీ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో మాట తప్పి నిలువునా మోసం చేసిన వైకాపా నాయకులు ఇంకా అధికార మదంతో కొట్టుమిట్టాడుతూ పాలన వదిలి ప్రతిపక్షాలను హేళన చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కాకినాడ నగరంలో ఎమ్మెల్యే ద్వారంపూడిని రానున్న ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపేందుకు కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాజ్యాంగపరంగా ఎన్నికలలో పోటీ చేసే అవకాశం అన్ని రాజకీయ పార్టీలకు ఉంటుందని దానిలో భాగంగానే ఏ రాజకీయ పార్టీపై పోటీ చేయాలో ఆయా పార్టీల అధ్యక్షులు చూసుకుంటారని అవగాహన లేని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్ళ కాలంగా వైకాపా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలు విసుకెక్కిపోయి ఉన్నారన్నారు. వాస్తవాన్ని గ్రహించలేక అధికారం దూరమవుతుందని బాధను జీర్ణించుకోలేక సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా సమ్యుక్త కార్యదర్శి బదే క్రిష్ణ, జనసేన నాయకులు చోడిశెట్టి శ్రీమన్నారాయణ. మనోహర్ లాల్ గుప్తా, బసవాడి నాగబాబు, సత్తిబాబు, అగ్రహారం సతీష్, కాంటారవిశంకర్, దారపు సతీష్, వాసిరెడ్డి సుబ్బారావు, చీకట్ల శ్రీనివాస్, వీరమహిళలు మిరియాల హైమావతి, బోడ పాటి మరియ, బండి సుజాత, సబ్బే దీప్తి, నగీన, ఖాతూన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని రాజు ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం, రాజాం నియోజకవర్గం సమన్వయకర్త ఎన్ని రాజు ఆధ్వర్యంలో రాజాం పట్టణములో ఉన్న కేర్ హాస్పిటల్ జంక్షన్ లో మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల విద్యార్థులతో మమేకమై రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వంలో విద్యార్థి యొక్క ఆవశ్యకతను, వారి భవిష్యత్తు కోసం జనసేన పార్టీ తీసుకుని కార్యక్రమాలను, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ మొదటి వారిని నీతిమంతుడు నిజాయితీపడేనా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి ఓటుతో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించడానికి తమ ఓటు దోహదపడుతుందని తెలియజేసారు.

## కొలిమి ప్రసాద్ సతీమణికి నివాళులర్పించిన రామదాస్ చౌదరి



శతఘ్ని న్యూస్: మదనపల్లి, జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు కొలిమి ప్రసాద్ సతీమణి అకాల మరణం చెందడంతో జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మినారాయణ, లవన్న, రూరల్ సెక్రటరీ జనార్ధన్, పట్టణ ఉపాధ్యక్షులు కుమార్, ఫాజీల్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల గురించి అవగాహనా కార్యక్రమం





శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు కనిగిరి సెంట్రల్ కమిటీ సభ్యులు మాదాసు రమేష్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల నాయకులు ఆకుపాటి వెంకట్రావు మండలంలోని గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడ కార్యకర్తలతో జనసైనికులతో కలిసి పార్టీ బలోపేతం గురించి మాట్లాడి హనుమంతునిపాడు, వెంగపల్లి, మహ్మదాపురం, వెంకట్రాయున్ని పాలెం, మరియు నందనవనంలోని జనసైనికులకి బూత్ కమిటి గురించి వివరించడం జరిగింది. తదుపరి శతఘ్ని న్యూస్ క్యాలెండర్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు ఆకుపాటి వెంకట్రావు, శానం ఆంజనేయులు ముద్దా ప్రేమ్ కుమార్, నాగేంద్ర బాబు, ముత్యాల నరేష్, తమ్మిశెట్టి రవీంద్ర తదితరులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## దొంతా నరేష్ మరణం జనసేన పార్టీకి తీరని లోటు



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ నాయకుడు, బీసీ యువ నేత దొంతా నరేష్ మరణం జనసేన పార్టీకి తీరని లోటని రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించిన దొంతా నరేష్ పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పవన్ కల్యాణ్ పై గుండెల నిండా ప్రేమను నింపుకోవటమే కాకుండా ఆయన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటంలో నరేష్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. జనసేన క్రియాశీలక కార్యకర్తగా పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడ్డారన్నారు. తన ఆఖరి శ్వాస వరకు నరేష్ జనసేన పార్టీ కోసం శ్రమించారని జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. దొంతా నరేష్ కు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో పార్టీ నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, అడపా మాణిక్యాలరావు, నారదాసు ప్రసాద్, ఆళ్ళ హరి, దాసరి వాసు, బండారు రవీంద్ర, మెహబూహ్ బాషా, మిరియాల వెంకట్, కొడగంటి రవి, కదిరి సంజీవ్, సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, గుర్రాల ఉమ, మధులాల్, జెట్టి బాబు, దాసరి వెంకటేశ్వర్లు, నందూరి స్వామి, సుబ్బారావు తదితరులున్నారు.

**శతఘ్ని న్యూస్**

జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024



## ఐతవరం గ్రామంలో ఘనంగా జనసేన జెండా దిమ్మ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: నందిగామ రూరల్ మండలం, ఐతవరం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు వసంత నాగేశ్వరరావుని ఐతవరం గ్రామంలోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. ఐతవరం గ్రామంలో జనసేన పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణ సందర్భంగా అదే గ్రామంలో ఉంటున్న వసంత నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం అంబారుపేట గ్రామంలో కొలువై ఉన్న సత్తెమ్మ తల్లిని దర్శించుకుని అక్కడనుండి జనసైనికులు భారీ ర్యాలీగా జెండా దిమ్మె స్థలానికి చేరుకున్నారు. నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవికి ఐతవరం గ్రామం ప్రజలు జనసైనికులు మరియు వీరమహిళలు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి జనసైనికులు, వీరమహిళలు జనసేన నాయకులతో కలిసి జెండా వందనం చేసి, గ్రామంలో ఏర్పాటు చేసిన సభా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో నిరుద్యోగం, డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేకపోవడం, తాగునీరు, సాగునీరు లేకపోవడం, రోడ్లు సరిగా లేకపోవడం, సాగర కాలువ ఎండిపోవడం, ఎత్తిపోతల పథకం పూర్తిగా ములనపడడం, ఇలా ఒకటి కాదు రెండు కాదు చెప్పుకుంటూ పోతే అభివృద్ధి నాకు అసలు కనపడలేదు. నందిగామ నవనిర్మాతలని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గార్లకి ఐతవరం గ్రామం నుండి నేను అడుగుతున్న, ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీలు ఏమాత్రం మీరు నెరవేర్చారు.? మిమ్మల్ని ఓటు వేసి గెలిపించుకున్న ఈ ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే మీరు ఎందుకు మీ నాయకుడిని ప్రశ్నించడం లేదు, కనీసం మీకున్న హక్కులునైనా సరిగ్గా నెరవేర్చి ప్రజలకి ఎంతోకొంత అభివృద్ధిని చూపించవచ్చు, అది కూడా మీరు చేయకుండా ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు బొలియా శెట్టి శ్రీకాంత్, కాపు సంక్షేమ సేన నందిగామ అధ్యక్షుడు కరి రమేష్, మండలాధ్యక్షులు కడుపు గంటి రామారావు, వడ్డేలి సుధాకర్, ఉపాధ్యక్షులు కొమ్మవరపు స్వామి, చలమల సౌందర్య, ఆకుల వంశీ, సంయుక్త కార్యదర్శి తేజ మరియు జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు, ఐతవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, రాష్ట్రంలో మహిళలపై పెచ్చరిల్లుతున్న అరాచకాలు, దాడులను అరికట్టడంలో వైకాప ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆరోపించారు సోమవారం నాడు మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 22వరోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 35వ డివిజన్ సంఘమిత్ర కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని మహిళలతో మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాలుగేళ్ల నుంచి మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడా పని చేయడంలేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి 8 గంటలకు ఒక మహిళపై అత్యాచారం రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు జగన్ రెడ్డి హయాంలో 70% ఆడవాళ్ళపై పెరిగిన మిస్సింగ్ కేసులు మైనర్ బాలికలపై రేప్ కేసుల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉందని ఆరోపించారు. ప్రజలు జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చే బాధ్యత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్,టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసైనికుల సమస్యలపై ఉద్యమానికి వెనుకాడం: ఆమంచి స్వాములు

శతఘ్ని న్యూస్: శ్రీశైలం నియోజకవర్గంలో, జనసైనికులు, తెలుగుదేశం పార్టీ వారు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై, అవసరమైతే తాను సైతం ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆమంచి స్వాములు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం, శ్రీశైలంలోని శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్ సమావేశ మందిరం నందు, వివిధ పార్టీలకు చెందిన పలువురికి, పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో జనసైనికులు, తాము ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని, స్వాముల దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని లింగాల గట్టు, సుండిపెంట, శ్రీశైలం తదితర ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య, నీటి సమస్య, ఇసుక సమస్య ఉందని, నివాస గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు సైతం, అటవీ శాఖ వారికి ముడుపులు సమర్పించుకోవలసి వస్తుందని, శ్రీశైలం దేవస్థానంలో పనిచేసే జనసేన, తెలుగుదేశం పార్టీల అభిమానులుగా ఉన్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులను ఆ కారణంగా వేధిస్తున్నారని, అలాగే చేపలను విక్రయించుకునేందుకు బయటకు వెళ్లినా కూడా అటవీ శాఖ అధికారులు డబ్బులకే సతాయిస్తున్నారని వాపోయారు. ఈ సమస్యలపై స్వాములు స్పందిస్తూ, ముందుగా జనసైనికులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమిష్టిగా, ఐకమత్యంతో కలిసి ఉండాలని, ఆ తర్వాత సమస్యలపై పోరాడాలని, అవసరమైతే వారికి మద్దతుగా తాను సైతం సమస్యల సాధనకు ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం దృష్ట్యా అధినేత పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నారని, పొత్తులో భాగంగా జనసేనలో కానీ, తెలుగుదేశంలో కానీ, ఎవరికి టికెట్ ఇచ్చిన, శక్తివంచన లేకుండా అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త అశోక్ ప్రముఖ వెలుగోడు కు చెందిన ప్రముఖ రాయరు అభిమన్యుడు హైకోర్టు న్యాయవాది ప్రసాద్ బుజ్జి తదితరులు ప్రసంగించారు.



## పేర్ని నాని, కిట్టుపై కొరియర్ శ్రీను సంచలన వ్యాఖ్యలు

శతఘ్ని న్యూస్: మచిలీపట్టణం, మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన తనయుడు పేర్ని కిట్టుపై జనసేన నేత కొరియర్ శ్రీను ఫైర్ అయ్యారు. కొరియర్ శ్రీను కార్యాలయం వద్ద కట్టిన బ్యానర్లను పేర్ని నాని అనుచరులు దగ్ధం చేయడంపై ఆయన ఇనగుదురు పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మీకింకా అధికారం రెండు నెలలే అని, అధికారం పోయిన తర్వాత తండ్రీ కొడుకులిద్దరికీ నా లారీపై డ్రైవర్, క్లీనర్ ఉద్యోగం ఇచ్చి గౌరవంగా చూస్తానన్నారు.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024





## పరకాలవ ప్రాంతంలో జనం కోసం పవన్-పవన్ కోసం



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం: రూరల్ మండలం సూర్యారావు పేట గ్రామం పరకాలవ ప్రాంతంలో జనం కోసం పవన్ –పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఉమ్మడి కార్యాచరణలో భాగంగా సూర్యారావు పేట పరకాలవ ప్రాంత జనసేన నాయకులు గుబ్బల ప్రసాద్, తోలుం సత్తిబాబు, వాసం శెట్టి శ్రీను ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ, మరియు తెలుగుదేశం నాయకులు సీతయ్యాదొర, ఎజ్జల బాబ్జి, తోలుం రామకృష్ణ. ఈ ప్రాంతంలోని ప్రజలు పంతం నానాజీకి వారి సమస్యలను తెలిపారు. పరకాలవ నుండీ పోలవరం వెళ్లే దారిలో బ్రిడ్జి దిగిపోవడంతో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు అంతరాయము కలుగుతోంది, అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ లైట్స్ లేవు, విద్యార్థులు చదువు కోవడానికి గ్రంధాలయం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, పంట పొలాల మధ్యలో విద్యుత్ వైర్లు ఉండడం వల్ల రైతులు, కూలీలు ప్రమాదానికి గురిఔతున్నారని, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది చెత్త ను పంట పొలాల్లో వేస్తున్నారని, దాని వల్ల పంటలు పాడవుతున్నాయని, త్రాగునీటి సమస్య ఉందని తెలిపారు. కొద్దిరోజుల వ్యవదిలోనే జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రాబోతోందని మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, ఎల్లబోయిన రామకృష్ణ, గరికిన సురేష్, సోదే ముసలయ్య, మల్లె భాస్కర్, సురడా శ్రీను, తదితరులు, జనసేన యువత మరియు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఒంగోలు ఆర్డిఓ, టంగుటూరు శీ లను బాధితుల న్యాయం కోసం కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో టంగుటూరు మండలంలో జగనన్న కాలనీలో నకిలీ సర్వే నెంబర్లు, నకిలీ ఇంటి పట్టాలు, నకిలీ స్టాంపులతో అమాయక ప్రజలను మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఇల్లు లేని నిరుపేదలకు మోసపోయిన అమాయకులకు న్యాయం చేయాలి, అధికారం చేతిలో ఉంది అని అమాయక ప్రజలను మోసం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను జనసేన నాయకులు కోరారు. అమాయకపు పేదవారు అయిన సోమేపల్లి కల్పన, షేక్ హుస్సేన్ బి, చెన్నుపూర్ణాదేవిలా దగ్గర బొల్ల హరీష్ అనే వైసిపి పార్టీకి చెందిన వ్యక్తి డబ్బులు తీసుకుని, నకిలీ ఇంటి పట్టాలు ఇచ్చి మోసం చేశారు, ఇతను చేసిన అవినీతిని ఆధారాలతో సహా అధికారులకు ఇవ్వడం జరిగింది. అతి తొందరలో వైసిపి పార్టీకి చెందిన పుట్ట వెంకట్రావు, ఎస్.కె అలెగ్జాండర్ అనే వ్యక్తులు చేసిన అవినీతిని నిరూపించి శిక్ష పడేవిధంగా చేస్తాము, జనసేన పార్టీ ప్రతి పేదవాడికి అండగా ఉంటుంది, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాము, కొండపి నియోజకవర్గంలో ప్రజలకు సమస్యలు వస్తే జనసేన పార్టీ వద్దకు రండి అని నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. అధికారులను కలిసిన వారిలో టంగుటూరు మండలం జనసేన పార్టీ నాయకులు లింగంగుంట చంద్రవాస్, అత్యల సురేష్ బాబు, వరికూటి చిరంజీవి, చనగర రాజేష్, దివాకర్, నాగార్జున, వాసు పాల్గొన్నారు.



## మదనపల్లెలో జనసేన-టీడీపీల ఉమ్మడి ప్రచారం 53వ రోజు

శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గం: మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ, టీడీపీ పార్టీ ఉమ్మడిగా ప్రచారంలో భాగంగా 53వ రోజు ప్రచారం నిర్వహించడం జరిగింది. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ రామాలయం వీధి సొసైటీ కాలనీ పి ఎన్ టి కాలనీ అబ్బాయి నాయుడు కాలనీ తదితర ప్రాంతాలలో విసిరితంగా పరిశీలించి ప్రజలతో మమేకమవడం జరిగింది. శ్రీరామ రామాంజనేయులు మరియు దారం అనిత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ తల్లిని, చెల్లిని ఆదరించలేనివాడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ తల్లి చెల్లి అనడం ఇది ఒక నాటకంలో భాగమే. సొంత ఇంటికి చక్కబెట్టుకోలేక ఏదో సాధిస్తానని అది ఏదో చెప్పినట్టు అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి పరిపాటి అయిపోయింది ఈ అబద్ధాల ముఖ్యమంత్రిని సాగరంపాలని రికార్డ్స్ అయిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శ్రీమతి దారం అనిత మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కొరత పట్టణంలో తీవ్రంగా ఉందని తాగునీటి సౌకర్యం పూర్తిగా లేదని పారిశుద్ధ్య సమస్యలు అడుగడుగున కనబడుతున్నాయని ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాబోయే మా ఉమ్మడి ప్రభుత్వం కచ్చితంగా వీటి పైన దృష్టి సారించి కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. పట్టణ అధ్యక్షులు నాయన జగదీష్ మాట్లాడుతూ నిన్న పవన్ కళ్యాణ్ గారు ఉటంకిచ్చినట్టు 98 శాతం గెలుపు సాధ్యం కావాలని, ఆ విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అది మదనపల్లిలో సాధించి తీరుతామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయన జగదీష్, జనసేన సోను, కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, సుప్రీం హర్ష, తుపాకుల ధరణి రాయల్, యాసీన్, గని, వెంకటేష్, సిద్ధప్ప, చంద్రశేఖర్, పద్మావతమ్మ, ప్రభావతి, సుకన్య బహదూర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఒంటిమిట్టలో జనంలో జనసేన

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, చిన్నకొత్తపల్లెలో జనంలో జనసేన కార్యక్రమంలో బాగంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కట్టా మల్లికార్జున, ఒంటిమిట్ట సురేష్, శ్రీరాములు, బి.సుబ్బయ్య, బాస్కర్, వెంకి, తేజ, సలామ్, ప్రేమ్, సిరాజ్, ప్రేమ్, సిరాజ్, రవి, కె.సుబ్బయ్య, వినయ్, విష్ణు, నరసింహులు, పెంచలయ్య, కార్తిక్, నాగేంద్ర, ప్రవీన్, మరియు మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 06 ఫిబ్రవరి 2024




## దమ్ముంటే బాలశౌరి చేసిన అవినీతిని నిరూపించాలి: ఎస్ వి బాబు



శతఘ్ని న్యూస్:  మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. బాలశౌరి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా కృష్ణ గుంటూరు జిల్లాల నుండి భారీగా జనసైనికులు, బాలశౌరి అభిమానులు జనసేన పార్టీ మంగళగిరి కార్యాలయానికి తరలివచ్చారు. ఆ కార్యక్రమాన్ని చూస్తే అది జాయినింగ్ ప్రోగ్రాంలో కాక పెద్ద బహిరంగ సభలా ఉంది. ఆ జన సందోహాన్ని చూసి వైసిపి నాయకులు భయపడిపోతున్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ గౌరవ ఎంపీని బఫూనని సంబోధిస్తున్నారు. అంబటి రాంబాబుని మించిన బఫూన్ ఈ రాష్ట్రంలో ఎవరూ లేరనే విషయం ఆంధ్రరాష్ట్ర ప్రజలకు తెలుసు బహుశా అంబటి రాంబాబుకు తెలియకపోవచ్చు. బాలశౌరి ప్రసంగంలో గత నాలుగు సంవత్సరాలుగా ఈ రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో వివరించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం మీద నమ్మకంతో రాష్ట్ర భవిష్యత్తు కోసం తాను జనసేనలో జాయిన్ అవుతున్నానని సభా ముఖంగా తెలియజేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాలుగా ఎంపీగా బాలశౌరి మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మచిలీపట్నానికి పోర్టు, మెడికల్ కాలేజ్ రావటంలో ముఖ్య భూమిక పోషించారు. సిఆర్ఎస్ నిధులు ద్వారా అనేక గ్రామాలను అభివృద్ధి చేశారు. అంబటి రాంబాబుకి దమ్ము ధైర్యం ఉంటే బాలశౌరి చేసిన అవినీతిని గాని, తప్పులు గాని ఒక్కటైనా నిరూపించాలి. పరిపాలన చేతకాక, పని పాట లేని ప్రెస్ మీట్ లు పెట్టడానికి తప్ప అంబటి రాంబాబు అనే వ్యక్తి నీటిపారుదల శాఖ మంత్రిగా ఈ రాష్ట్రానికి చేసింది ఏంటో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం, అంబటి ఓటమి రెండు ఖాయమని పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు అన్నారు.

## నిజమైన ప్రజాస్వామ్యం ప్రజలు చూడబోతున్నారు: కిల్లో రాజన్

శతఘ్ని న్యూస్: పాడేరు, వైసీపీతో యుద్ధానికి మేము సిద్ధం అని జనసేనపార్టీ రూరల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిల్లో రాజన్ అన్నారు. మాయ మాటలు చెప్పి తండ్రి పేరు అడ్డం పెట్టుకొని అధికారాన్ని కైవసం చేసుకున్న జగన్ రాష్ట్ర ప్రజల బ్రతుకులతో, చెలగాటం మాడారు, నవరత్నాల పేరుతో ప్రజాధనాన్ని వృదాచేస్తు తాత్కాలిక అవసరాలు గోరంత ఇచ్చి ప్రజలను భ్రమలో ముంచి, రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి సర్వనాశనం చేశాడని దుయ్యబట్టారు. అర్ధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి చేస్తునాననడం తమ ఆవివేకమని అన్నారు. సంక్షేమానికి, అబివృద్ధికి తేడా తెలియకపోతే ఎలా. రాష్ట్ర ప్రజలకు, యువతకు ఏరకమైన బ్రతుకు తెరువు మార్గం చూపించారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉన్న జీవోలను ఊడబెరికి, తమకు అనుకూలంగా ఉన్న జీవోలను తెరపైకి తెచ్చి అందినంత దోచుకుంటున్నారు. ఇంతటి అరా హకాలు చేస్తూ రాష్ట్ర ప్రజల కడుపు కొడుతుంటే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రజల పక్షాన నిత్యం పోరాటం చేస్తూ ఉంటుంది. వైసీపీ అంథమే మా లక్ష్యం. రాష్ట్రంలో పేద ప్రజల బ్రతుకులకు బాసటగా నిలవడమే మా ధ్యేయం. యువతకు ఉద్యోగం, ఉపాధి, కల్పనలో భాగంగా సరికొత్త పరిశ్రమలు, వ్యవసాయ రంగాలలో పనిముట్లు, అందించి రైతులకు, ఆర్ధిక, భరోసా కల్పించేందుకు పంటకు గిట్టు బాటు ధర కల్పనయే ధ్యేయంగా పవన్ కల్యాణ్ దృఢమైన సకల్పం కలిగి ఉన్నారని అన్నారు, జనసేన ఆశయం నెరవేరుతుంది. ప్రజలకు అండగా మేము ఉన్నాం. 2 నెలలలో వైసీపీ కనుమరుగుఅవుతుందని అన్నారు. నిజమైన ప్రజాసామ్యం ప్రజల్లోకి అమలవుతుంది. ప్రజా పరిపాలన రాబోతుందని తెలిపారు.






జనసేన JANASENA

05-02-2024

**పి.గన్నవరం నియోజక వర్గం ఇంఛార్జ్ గా శ్రీ గిడ్డి సత్యనారాయణ**

పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ గా శ్రీ గిడ్డి సత్యనారాయణను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. సోమవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియామక పత్రం అందచేశారు. కోనసీమ ప్రాంతంలో జనసేన పార్టీకి పట్టున్న నియోజకవర్గం పి.గన్నవరం అని, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇంఛార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఇట్లు

(పి.హరిప్రసాద్)

జనసేన అధ్యక్షులకు రాజకీయకార్యదర్శి

జనసేన కేంద్ర కార్యాలయం, మంగళగిరి.






జనసేన JANASENA

05-02-2024

**ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా శ్రీ సుందరపు సతీష్ కుమార్ నియామకం**

జనసేన పార్టీ ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా శ్రీ సుందరపు సతీష్ కుమార్ ని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియామకపత్రాన్ని అందజేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతం పార్టీకి ఎంతో కీలకమైందని, ప్రతి ఒక్కరినీ సమన్వయ పర్చుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా సూచించారు. శ్రీ సుందరపు సతీష్ కుమార్ పార్టీ అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

ఇట్లు

(పి.హరిప్రసాద్)

జనసేన అధ్యక్షులకు రాజకీయకార్యదర్శి

జనసేన కేంద్ర కార్యాలయం, మంగళగిరి.